కార్మిక హక్కులను కాలరాస్తున్న

ప్రభుత్వ విధానాలకు నిరసనగా మేడే స్ఫూర్తితో పోరాడాలి

ఏఐటీయుసీ రాష్ట్ర కార్యదర్శి స్రవంతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం: కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మేడే స్ఫూర్తితో పోరాడాలని ఏ.ఐ.టి.యు.సి.రాష్ట్ర కార్యదర్శి కె.స్రవంతి పిలుపునిచ్చారు. సోమవారం నాడు శ్రీకాకుళం నగరంలో పొట్టి శ్రీరాములు మార్కెట్ యార్డ్ వద్ద జట్టు కళాసీ కార్మికుల ఆధ్వర్యంలో 137వ ప్రపంచ కార్మిక దినోత్సవం 'మేడే' ఉత్సవాలను ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా, ఎనిమిది గంటల పని దేశం కోసం, కనీస వేతనం కోసం, కార్మిక హక్కుల సాధన కోసం పోరాడుతున్న కార్మికులపై చికాగో నగరంలో 1886 మే పాశవికంగా జరిపిన కాల్పుల్లో కార్మికులు నేలకొరిగారని తెలిపారు. ఆ సందర్భంగా నేలపై ఉన్న నెత్తురుతో చొక్కాను తడిపి ఎగురవేసిన ఎరుపెక్కిన జండా కార్మికుల ఎర్ర జెండా అని వివరించారు.ప్రపంచ వ్యాప్తంగా కార్మికులు పోరాడి అనేక చట్టాలు సాధించుకున్నారని తెలిపారు.భారత దేశంలో కార్మిక హక్కులపై 1920లో ఏ.ఐ.టి.యు.సి. ఏర్పడి బ్రిటీష్ ఇండియాలో అనేక కార్మిక చట్టాలు సాధించుకున్న సంఘమని వివరించారు.భారత జాతీయోద్యమంలో కార్మికుల పోరాటం శమరశీలమైనదని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కాలరాస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉన్న వైసీపీ, టిడిపి, జనసేన పార్టీలు బిజెపి ప్రజా, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలకు మద్దతు ఇవ్వడం ఆందోళనకరమని అన్నారు. మేడే వర్ధిల్లాలి, ప్రపంచ కార్మిక దినోత్సవం వర్ధిల్లాలి, కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ కార్మికులు నినదించారు. అంతకుముందు ఏఐటియుసి పతాకావిష్కరణ కార్యక్రమం కార్మికుల హర్షధ్వానాలు మధ్య ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తిలు మాట్లాడారు. ఈకార్యక్రమంలో హమాలీ కార్మిక సంఘం నాయకులు నక్క వేణు, ముద్దాడ రాము, ఎస్.దాలినాయుడు, ఏ.ఐ.టి.యు.సి. ముఖ్య సలహాదారు చిక్కాల గోవింద రావు, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు డోల శంకర రావు,పంచిరెడ్డి అప్పారావు, ఏ.ఐ.వై.ఎఫ్.నాయకులు కె.శ్రీనివాసరావు, చింతు ఎర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ కార్యాలయంలో మేడే వేడుకలు.. మేడేను పురస్కరించుకొని స్థానిక ఎన్ఆర్ దాసరి క్రాంతిభవన్(సీపీఐ కార్యాలయం వద్ద)లో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. అరుణపతాకాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి ఆవిష్కరించారు. ఈయనతోపాటు ఏఐటీయుసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు డోల శంకరరావు, అనపాన షణ్ముఖరావు, ఏఐయుటీసీ జిల్లా గౌరవ సలహాదారు చిక్కాల గోవిందరావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పి. ప్రసాద్ తదితరులు ఉన్నారు.

కాలుజారి బావిలో పడి వృద్ధుడి మృతి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : మండలం హరిశ్చంద్రపురం పంచాయతీ సాలిపేట గ్రామానికి చెందిన దాసరి నర్సింహులు (61) ఆదివారం పొలంలోని నేల బావిలో ప్రమాధవు వశాస్తు కాళ్ళుజారీ బావిలో పడి మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే మృతుడు నర్సింహులు ఆదివారం పొలం పనులు ముగించుకొని స్నానానికి బావి వద్దకు వెళ్ళి కాళ్లు జారీ బావిలో పడి మృతిచెందాడు. అయితే నర్సింహులు చికటి పడిన ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు, గ్రామస్థులు వెతకగా ఊరిబయట బావి వద్ద తన దుస్తులు ఉండటం గమనించి బావిలో నీరు ఎక్కువగా ఉండటంతో కోటబొమ్మాళి అగ్నిమాపక సిబ్బందికి తెలియజేయటంతో వారు వచ్చి బావిలో నీటిని బయటకు ఇంజన్లు ద్వారా తీయించి మృతదేహాన్ని రాత్రి బయటకు తీశారు. ఈ మేరకు మృతుడు కుమారుడు తులసీరావు పోలీసులకు పిర్యాదు మేరకు ఎస్సై ఎస్.కె. మహ్మద్అలీ కేసు నమోదు చేసి మృతదేహాన్ని స్థానిక ప్రభుత్వ అసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించారు. కాగా మృతుని భార్య 10ఏళ్ళు క్రితం బస్సు ప్రమాధంలో మృతిచెందింది. మృతునికి వివాహిత ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

అంగన్వాడీలను ఉద్యోగులుగా గుర్తించాలి

విశాలాంధ్ర-నరసన్నపేట: అంగన్వాడీలను ఉద్యోగులుగా గుర్తించాలని అంగన్వాడీ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు, ఎం.జయలక్ష్మీ అన్నారు. సోమవారం స్థానిక ఎంపిడివో కార్యాలయంలో ఆవరణలో మేడే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయలక్ష్మీ మాట్లాడుతూ అంగన్వాడీ లకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలపై ప్రజా ప్రతినిధులు, అధికారుల వేధింపులు ఆపాలని, అంగన్వాడీ కేంద్రాలు అద్దె భవనాలు నుండి స్వంత భవనాల్లోకి మార్చి, అంగన్వాడీలను వెట్టిచాకిరీ నుండి విముక్తి కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రతనిధి, ఆర్.సురేష్‌బాబు, మండల ప్రతినిధులు, వై.చలపతిరావు, కాల నర్సింహా, అంగన్వాడీ కార్యకర్తలు, సరోజిని, భాగ్య, హేమలత, సులోచన, పంగ రోహిణి, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

మహిళా సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయం : ఏ.పి.ఎం.

విశాలాంధ్ర-ఆమదాలవలస : గ్రామీణ ప్రాంతంలో రైతులు తమ భూములు చౌడుబారకుండా, ఆరోగ్యంగా ఉండేందుకు మహిళా సంఘాల ద్వారా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నట్లు వైయస్సార్ క్రాంతి పదం అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ పైడి కూర్మా రావు తెలిపారు. అతిగా ఎరువులు, క్రిమిసంహారక మందులు ఉపయోగించకుండా, పాత పద్ధతిలో పెంటగత్త%శీ%, పశువుల పేడ, వర్మీ కంపోస్ట్ తదితర నేలకు సార వంతమైన పద్ధతుల్లో కమ్యూనిటీ మేనేజ్డ్ నేచురల్ ఫార్మింగ్ విధానం ద్వారా, నేల ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, చిరుధాన్యాల సాగు పద్ధతులు అవలంబిస్తూ అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. మండల పరిధిలో కొత్తవలస గ్రామ సంఘం మహిళలతో సోమవారం నవధాన్యాల సాగు - నేల తల్లికి బాగు అను నినాదంతో గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం ప్రతినిధులు వి.వో.ఏ. గురుగుబెల్లి భారతి, క్లస్టర్ కోఆర్డినేటర్స్ రమణ, చంద్రరావు, రామప్పడు తోపాటు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, మండల కోఆర్డినేటర్ నక్క చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

మృతదేహంతో రోడ్డుపై మృతుని బంధువుల ఆందోళన

విశాలాంధ్ర-పాతపట్నం: సరిహద్దు ప్రాంతం స్నేహ షాపింగ్ మాల్ కు ఎదురుగా ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. సోమవారం మృతుని బంధువులు స్నేహితులు అందరూ కలసి పాతపట్నం ప్రభుత్వా ఆసుపత్రికి చేరుకొని రోడ్డుపై బైఠాయించి మాకు న్యాయం చేయాలని ప్రమాదానికి కారణమైన వ్యక్తిని 24 గంటలు అయినా పట్టుకోకపోవడం ఏంటని ప్రశ్నించారు, మృతి చెందిన కుటుంబానికీ న్యాయం చేయాలని వారు మృత దేహంతోపాటు రోడ్డుపై బైఠాయించి సుమారు 4గంటలపాటు ధర్నా చెయ్యటం వలన ఆసుపత్రి ప్రధాన రహదారి కి ఇరు వైపుల రెండు కిలోమీటర్ల మేర ట్రాఫిక్‌కి అంతరాయం కలిగింది బస్ ప్రయాణికులు చాలా ఇబ్బందులు పడ్డారు కనీసం బైక్‌లను కూడా వదలలేదు, ఎస్ఐ ఇంచార్జ్ సీఐ మృతిని తరుపు బంధువులతో చర్చలు సాగించి మృతుని కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని అన్ని రకాల సహాయ సహకారం అందిస్తామని చెప్పినప్పటికీ మృతుని బంధువులు ధర్నాను విరమించుకోలేదు,బైకును ఢీ కొట్టి పరారైన వ్యక్తి ని తెచ్చి అరెస్ట్ చేసేంతవరకు కదలమని తెగేసి చెప్పిన బంధువులు.అంత వరకు మృత దేహాన్ని తీసుకు వెళ్లే ప్రసక్తే లేదని వర్షం లో సైతం బైటయించిన బంధువులు.పోలీస్ లు డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నిరసన వ్యక్తంచేశారు యక్షిడెంట్ చేసిన కారు ఎల్ ఎన్ పేట ఒక అధికార పార్టీకి చెందిన గ్రామ సర్పంచ్‌దిగా గుర్తించిన పోలీస్‌లు. అతని వాహనం కానీ, వ్యక్తిని గాని ఇంతవరకు ఎందుకు అరెస్ట్ చేయలేదని బంధువుల నీలదీత. పోలీస్ లు రాజకీయ నాయకులకు సహకరిస్తున్నారని నిరసన తెలిపిన మృతుని బంధువులు డీఎస్పీ శివరామ రెడ్డి మాట్లాడుతూ ప్రమాదానికి కారణమైన వ్యక్తి పరారీ లో ఉన్నాడని ప్రత్యేక పోలీసు బృందాలను నిందుతుడుని పట్టుకునే పనిలో ఉన్నారని అన్ని విధాలుగా మృతిని కుటుంభానికి పోలీసు లు అండగా ఉంటారని వారి కుటుంభానికి అన్ని విధాలుగా మేలు చేస్తాయని తెలిపారు. ఇటు మేలియాపుట్టి పోలీసులు ఎస్ఐ కొత్తూరు సిఐ,ఎస్ఐ పోలీసు సిబ్బంది,హిరమండలం ఎస్ఐ పోలీస్ సిబ్బంది, సారూవకోట ఎస్సై పోలీస్ సిబ్బంది, డి.ఎస్.పి శివరామి రెడ్డి సంఘటనా స్థలానికి చేరుకొని బాధిత కుటుంబ సభ్యులతో చర్చించినప్పటికీ చాలాసేపు ధర్నాను కొనసాగించారు. ఆఖరికి డిఎస్పి కలుగజేసు కుంటూ బలవంతంగా మృతదేహాన్ని తరలించి ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు, మృతుని కుటుంబానికి పోలీసులు అండదండగా ఉంటారని వారికి నాతో చెప్పే ప్రయత్నం చేశారు.

టిడిపి నాయకులు మీసాలనాయుడు ఇకలేరు

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం పారాపురం మాజీ విఆర్వో వలరౌతు ప్రకాష్ రావు నాయుడు (మిశాలనాయుడు) మృతిచెందారు. ఈయన స్వంత మండలం భామిని ఒక పక్కా ఉద్యోగం చెదుతున్నాభామిని మండలంలో రాజకీయాల్లో పలుపంచుకొనేవారు ఉద్యోగ విరమణ తరువాత తెలుగుదేశం రాజకీయాల్లో వలరౌతు చురుకుగా పనిచేశారు. టీడీపీ బిసి సెల్ల్ రాష్ట్ర కార్యదర్శిగా కొనసుగుతున్నారు పార్టీలు వేరైనా ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాంకు అత్యంత సన్నిహితులుగా ఉన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న వలేరౌతు రెండు రోజుల క్రితం శ్రీకాకుళం ఒక హాస్పిటల్‌లో చికిత్స పొందుతూ మృతిచెందారు.

కిరణ్‌చంద్ పేరిట ప్రతిభావంతులకు ప్రోత్సాహకాలు

విశాలాంధ్ర-సోంపేట:ఇటీవల బ్రెయిన్‌డెడ్‌తో మృతిచెంది పలువురుకు అవయవదానం చేసిన కిరణ్‌చంద్ పేరిట ఈ ఏడాది పదవ తరగతిలో ఇచ్ఛాపురం నియోజక వర్గస్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తారని సీడాప్ చైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, వైసీపీ నేత తడక జోగారావు పేర్కొన్నారు. కిరణ్‌చంద్ తల్లిదండ్రుల చేతులమీదుగా నియోజక వర్గంలోని నాలుగు మండలాల్లో ప్రతిభావంతులకు అవార్డులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం కిరణ్‌చంద్ కుటుంబాన్ని వీరిద్దరూ పరామర్శించారు.

బొడ్డేపల్లి రైల్వే అండర్ పాసేజ్‌లో రాకపోకలకు తీవ్ర అంతరాయం

విశాలాంధ్ర-పొందూరు: పొందూరు మండలంలోని బొడ్డేపల్లి రైల్వే అండర్ పాసేజ్ లో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సోమవారం ఉదయం నుంచి కురుస్తున్న భారీ వర్షానికి బొడ్డేపల్లి గేటు అండర్ పాసేజ్ లో భారీ స్థాయిలో నీరు చేరడంతో ద్విచక్ర వాహనాలు మరియు ఆటోలు ప్రయాణం చేయడానికి అవకాశం లేకుండా పోయింది. వర్షం పడిన ప్రతి సందర్భంలోనూ ఇదే పరిస్థితి ఏర్పడుతుంది. గత మార్చి నెలలో కూడా కురిసిన వర్షాలకు రెండు రోజుల పాటు ప్రయాణానికి అంతరాయం ఏర్పడింది.రాజకీయ ప్రతినిధులు స్పందించినప్పటికీ అధికారుల్లో చలనం లేకుండా పోయింది. నాగావళి నదికి అనుసంధానం చేసే పైపు లైన్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ వేసవిలోనైనా నీరు నిల్వ ఉండకుండా చేపట్టిన పనులు సత్వరమే పూర్తి చేయాలని పొందూరు, ఆమదాలవలస మండలాలకు చెందిన పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

అనారోగ్యంతో బాధపడుతూ విలేకరి మృతి

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని జగతి గ్రామానికి చెందిన ప్రముఖ దినపత్రిక విలేఖరి దెయ్యం శివాజీ (42) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. విషయాన్ని తెలుసుకున్న ప్రజా ప్రతినిధులు, అధికారులు, నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు శివాజీ ఇంటి వద్దకు చేరుకొని తమ దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం జగతి గ్రామం జనసంద్రంగా మారింది.మృతుడు శివాజీకి తల్లి తో పాటు భార్య గుణవతి, కుమారుడు చరణ్ కలరు. శివాజీ మృతితో కుటుంబ సభ్యులు వినిపించిన తీరు అందరిని కంటతడి పెట్టించింది. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. శివాజీ అంతిమయాత్రలో విశ్రాంత డి.ఎస్.పి . ఎస్ వి ప్రసాదరావు, సోంపేట ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాసు,వైస్ ఎంపీపీ పూడి నేతాజీ, బెజ్జిపుట్టుగ సర్పంచ్ ఎస్పీ నారాయణస్వామి తోపాటు పలువురు శివాజీ పాడెను మోసి కన్నీటి పర్యంతమయ్యారు. ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్, ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి, నియోజకవర్గంలోని నాలుగు మండలల కార్యదర్శిలు, నియోజకవర్గ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. శివాజీ మృతి పట్ల జడ్పీ చైర్ పర్సన్ పిరియా విజయా సాయిరాజ్, ఎమ్మెల్యే బెందాళం అశోక్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యేలు పిరియా సాయిరాజ్, నరేష్ కుమార్ అగర్వాల్ (లల్లు), తో పాటు పలువురు తమ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

జోరు వానలోనూ అన్నా క్యాంటీన్!

పేదల కడుపు నింపడమే ధ్యేయం : గొండు శంకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్ : జోరువానలోనూ అన్నాక్యాంటీన్ కొనసాగింది. ఉదయం నుంచి శ్రీకాకుళం నగరంలోని ఎడతెరిపి లేకుండా వాన కురుస్తుండడంతో అన్నాక్యాంటీన్‌కు విరామం ఉండకూడదని, పేదలకు కడుపునిండా అన్నం పెట్టాలని లక్ష్యంతో దీనిని జోరువానలోనూ కొనసాగించామని టీడీపీ యువనాయకులు, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ తెలిపారు. నగరంలోని ఏడు రోడ్ల కూడలి వద్ద సోమువారం 12వ రోజు మొబైల్ అన్నా క్యాంటీన్ ద్వారా సుమారు 350 మందికి భోజనాలను అందించారు. ఈ సందర్భంగా గొండు శంకర్ మాట్లాడుతూ అన్నాక్యాంటీన్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మానస పుత్రిక అని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా దీనిని కొనసాగించి తీరుతామని తెలిపారు. పేదవాడి కడుపు నింపడంతో ఎంతో సంతప్తి కలుగుతోందని వివరించారు. 2024 సార్వత్రిక ఎన్నికలు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత పేదల కోసం మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు మరలా అన్నా క్యాంటీన్లను ఏర్పాటు చేయడం ఖాయమని చెప్పారు. గతంలో అన్నా క్యాంటీన్ల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది పేదలు, మధ్యతరగతి ప్రజలకు కడుపునింపారన్నారు కొందరు కూలీలు రూ.5 వెచ్చించి ఒక పూట భోజనం చేసి కూలీ డబ్బులను ఇంటికి తీసుకెళ్లే వారని చెప్పారు. కానీ నేడు ఆ పరిస్థితి లేదన్నారు. పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలతో కడుపు నిండా తిండి కూడా తినలేని పరిస్థితుల్లో సామాన్య, పేద, మధ్యతరగతి ప్రజలు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గం అధ్యక్షులు రెడ్డి శంకర్, పేట పద్మ, వారధి సూర్యనారాయణ, నరసింహ, మోహన్ పాల్గొన్నారు.

జగనాసురుడు అనే రాక్షసుడి పాలనలో ఏపీ

ఎమ్మెల్యే బెందాళం అశోక్ విమర్శ

విశాలాంధ్ర-కవిటి : ఆంధ్ర రాష్ట్రాన్ని జగనాసురుడు అనే రాక్షసులు పరిపాలిస్తున్నాడని ఇచ్ఛాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే బెందాళం అశోక్ అన్నారు. ఈ మేరకు సోమవారం మండలంలోని ప్రగడపుట్టుగ మూడు రోడ్ల కూడలి వద్ద ఎమ్మెల్యే అశోక్ ఆధ్వర్యంలో జగనాసురుడు అవినీతి నేరాల రాక్షసుడు కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దిష్టిబొమ్మతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ కే రాము తన సిబ్బందితో కలిసి నిరసన వద్దకు చేరుకొని నిరసనను భగ్నం చేశారు. ఎమ్మెల్యే అశోక్ ను తన స్వగృహంలో గృహనిర్బంధం చేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నాయకులు తమ నిరసన గళాన్ని వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే అశోక్ మాట్లాడుతూ బాబాయిని అతిదారుణంగా హత్య చేసి గుండెపోటుగా చిత్రీకరించి తప్పించు కోవాలనుకున్నారని ఆరోపించారు.అయితే వైఎస్ సునీతారెడ్డి పోరాట ఫలితంగా వాస్తవాలు బయటకు వస్తున్నాయని వ్యాఖ్యానించారు. హత్యచేసి టీడీపీ మీద ఆ నిందను వేశారు కానీ ప్రజలు అన్నీ గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. వైఎస్ వివేకా హత్యలో ఎవరి ప్రమేయం ఉందో ప్రజలకు అర్థమైందన్నారు.ఫ్యాక్షన్ ఫ్యామిలీ నుంచి వచ్చిన జగన్ ప్రజలను అన్ని విధాలా పీడించుకుని తింటున్నారని చెప్పుకొచ్చారు. ఆంధ్ర రాష్ట్రాన్ని జగనాసురుడు అనే రాక్షసుడు పరిపాలిస్తున్నాడని మండిపడ్డారు. ఈ రాక్షస పాలన నుండి ప్రజలందరినీ రక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు పొందల కృష్ణారావు, బెందాళం రమేష్, ఎస్ వి రమణ, టిడిపి నాయకులు కోర్రాయి వాసుదేవరావు, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వినియోగదారులకు జరిమానా

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట పట్టణంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సోమవారం పలు దుఖాణాలు, హొటళ్లపై పంచాయతీ ఇన్‌చార్జ్ ఈఓ వరలక్ష్మి ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు. ఆయాచోట్ల నిషేదిత ప్లాస్టిక్ వాడకందారులను గుర్తించి వివిధ హొటళ్ళు, దుఖాణాల నుంచి 16500 రూపాయలు జరిమానాలు వసూలు చేసినట్లు తెలిపారు. పలుమార్లు హెచ్చరిస్తున్నప్పటికి నిర్లక్ష్యం వహిస్తున్నారని ఇకపై ప్లాస్టిక్ వాడితే కఠినచర్యలు తప్పవని అన్నారు. ఈదాడుల్లోకార్యాలయ

సర్వీసు క్రమబద్ధీకరించాలి : 98 ఎంటీఎస్ టీచర్ల వినతి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : 98 క్వాలిఫైడ్‌లకు కొత్త జీవితాన్ని ప్రసాదించిన సీఎం జగన్మోహనరెడ్డి తమ సర్వీసును సానుకూల దృక్పదంతో క్రమబద్ధీకరించాలని వారంతా విన్నవించారు. శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు పంక్షన్ హాల్‌లో ఇటీవల ఎంటీఎస్ టీచర్లుగా నియమితులైన వారు సోమువారం సమావేశమయ్యారు. 25 ఏళ్ల సమస్యను పరిష్కరించిన సీఎంకు ధన్యవాదాలు చెబుతూనే....తమ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో 330 మంది టీచర్లుగా నియమితులైన వారంతా ముక్తకంఠంతో కోరారు. తమకు 12 నెలల జీతం ఇవ్వాలని, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా సర్వీసును 62 ఏళ్లకు పెంచాలని, హెల్త్ కార్డులను మంజూరు చేయాలని కోరారు.

కమిటీ ఏర్పాటు : 98 డీఎస్సీ (ఎంటీఎస్)టీచర్ల అసోసియేషన్ అధ్యక్షుడుగా చిత్తిరి మల్లేశ్వరరావు, జనరల్ సెక్రటరీగా ఎస్.రాజగోపాల నాయుడు, గౌరవ అధ్యక్షులు జె. శ్యాంసుందర్, ఉపాధ్యక్షులుగా మెట్ట భాస్కర రావు, జాయింట్ సెక్రటరీగా జె. కృపాకర్, సెక్రటరీగా ఎన్. సింహాచలం, సహాయ కార్యదర్శిగా బొత్స గజేంద్రనాయుడు, ప్రధాన సలహాదారుగా నారాయణరావులు నియమితులయ్యారు.

కిడ్నీ బాధితునికి పెన్షన్ అందజేత

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం ఆకాశల వరం పంచాయితీ నంగ్గు వాని పేట గ్రామానికి చెందిన కిడ్నీ బాధితురాలు సుగ్గు భారతమ్మకు, ఆకాశలకవరం పంచాయతీ సర్పంచ్ ప్రతినిధి, మాజీ మండల వైకాపా పార్టీ అధ్యక్షుడు సుగురామిరెడ్డి 10000 రూపాయలు పింఛన్‌ను సోమవారం అందజేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కిడ్నీ బాధితులకు నూతనంగా ప్రవేశపెట్టిన, పింఛను పథకంలో భాగంగా, పదివేల రూపాయలను అందజేస్తు న్నట్లు రామిరెడ్డి తెలిపారు. ఆయనతోపాటు స్థానిక గ్రామ వలంటీర్ సుగ్గు దాలమ్మ ఉన్నారు.

40 అడుగుల సిరిమాను మోసిన యువత

విశాలాంధ్ర-జలుమూరు : 40 అడుగుల పొడవైన సిరిమాను యువత, భక్తులు 14 కిలోమీటర్లు దూరం స్వయంగా మోశారు. వివరాల్లోకెళ్తే సారవకోట మండలం కిన్నెరవాడ గ్రామంలో జరుగుతున్న అమ్మవారి పండుగలకు సంబంధించి జలుమూరు మండలం కత్తెర వాని పేట గ్రామం నుండి 40 అడుగుల పొడవైన సిరిమాను గ్రామస్తులు భక్తులు కలిసి సోమవారము సుమారు 14 కిలోమీటర్ల మేర భుజాలపై మోసుకొని ఆ గ్రామానికి తరలించారు.

సిరిపురం తేజేశ్వరరావు ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర-పాతపట్నం : మండలం పెద్ద లోగిడి గ్రామంలో విద్యావేత్త పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రామ యువత జూనియర్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిరిపురం తేజేశ్వరరావు హాజరై క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత క్రీడల పట్ల ఆసక్తి చూపడం చాలా అభినందనీయనీ అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని తెలిపారు.అదేవిధంగా గెలుపు,ఓటములు ఆటలో సహజం అనీ,అందరు స్నేహపూర్వక వాతావరణంలో ఆడాలి తెలియజేశారు.క్రీడాలను ప్రోత్సహిస్తున్నందుకు సిరిపురం తేజేశ్వరరావు గారికి టోర్నమెంట్ మేనేజ్మెంట్ వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద లోగిడి హై స్కూల్ హెడ్ మాస్టర్ రాజగోపాల్ రావు , పెద్ద లోగిడి పీఈటీ సుజాత, తెంబూరు పీఈటీ లక్ష్మణ్, గంగువాడ పీఈటీ లక్ష్మి నారాయణ,సరాలి సర్పంచ్ పదాల షణ్ముఖ రావు, దారపు గోవిందరావు, పైల భాస్కర్ రావు, లింగాల వెంకట కృష్ణారావు, మాజీ సర్పంచ్ పదాల రాజారావు , పోరిడ సత్యం నారాయణ తదితర సిరిపురం మిత్ర బృంద సభ్యులు గ్రామ యువత తదితరులు పాల్గొన్నారు.

రూరల్ ఎస్సైగా రమేష్

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : ఇచ్ఛాపురం రూరల్ ఎస్సైగా సోమవారం వి.రమేష్ బాధ్యతలు స్వీకరించారు. స్పెషల్ బ్రాంచ్‌లో సేవలందిస్తున్న ఆయన్ని జిల్లా ఎస్పీ ఇక్కడకు బదిలీ చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పెండింగ్ కేసుల పరిష్కారంతో పాటు సరిహద్దు ప్రాంత నేరాల నిరోధానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ఇదివరకూ ఇక్కడ పని చేసిన రామక్రిష్ణ అసాంఘీక కార్యకలాపాలు చేపట్టే వారిని ప్రోత్సాహిస్తుండటంతో శాఖాపరమైన చర్యలో భాగంగా సస్పెండ్ కావడంతో జిల్లా ఎస్పీ సమర్థులైన అధికారిని నియమించి పరిస్థితిని చక్కబెట్టే కార్యక్రమాన్ని చేపట్టినట్లు చర్చ జరుగుతుంది.

పోలీసు స్పందనకు 36 వినతులు



విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా నిర్వహించిన 'స్పందన' కార్యక్రమానికి 66 మంది ఫిర్యాదుదారుల నుండి జిల్లా ఆదనపు ఎస్పీ టి.పి. విఠలేశ్వర్ అర్జీలు స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిర్యాదిదారులు తమ అభ్యర్ధనలను వ్రాతపూర్వకంగా విన్నవించుకున్నారు. ఆదనపు ఎస్పీ ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలును అడిగి తెలుసుకున్నారు. బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని భరోసా ఇచ్చారు. తక్షణమే సంబంధిత అధికారులకు పిర్యాదుదారుల వివరాలు, వారి సమస్యలను తెలియపరచి, తగుచర్యలు చేపట్టాలని ఆదేశించారు.

సోంపేట ఈఓగా వరప్రసాదరావు

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట మేజర్‌పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా వై.వరప్రసాదరావు నియమితులయ్యారు. ఆయన ప్రస్తుతం రణస్థలం మండలం జె.ఆర్.పురం ఈఓగా పని చేస్తున్నారు. డెప్యూటేషన్‌పై మంగళవారం సోంపేటలో బాధ్యతలు చేపట్టనున్నట్లు ఎంపీడీఓ బి.వెంకటరమణ తెలిపారు.

శ్రీకాకుళం టౌన్ డీఎస్పీగా వై.శృతి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: శ్రీకాకుళం టౌన్ డీఎస్పీగా వై.శృతి సోమవారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ డీఎస్పీగా పనిచేసిన మహేంద్ర మాతే ఇటీవల బదిలీ అయ్యారు. దీంతో ఆయన స్థానంలో శృతి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

అయ్యప్ప ఆలయంలో అన్నదానం

విశాలాంధ్ర-ఆమదాలవలస : అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని కమిటీ సభ్యులు నిర్వహించారు. అయ్యప్ప స్వామి ఆలయ 6వ వార్షికోత్సవ సందర్భంగా రెండు వేల మందికి అయ్యప్ప స్వామి అన్నప్రసాద వితరణ నిర్వహించారు. సోమవారం ఆముదాలవలస పట్టణంలోని మోనింగు వారి వీధిలో ఉన్న అయ్యప్ప స్వామి ఆలయ 6వ వార్షికోత్సవ సందర్భంగా నిర్వాహకులు వైశాఖమాసం శుద్ధ ఏకాదశి సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయంలో అభిషేకాలు, పంచామృతాభిషేకం, కుంకుమార్చనలు, నవగ్రహ హెూమాది కార్యక్రమాలు నిర్వ హించారు. ఆలయ అర్చకులు జగన్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామివారి అన్న ప్రసాద వితరణ (అన్న సమారాధన) నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు తమ్మినేని విద్యాసాగర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ జేకే వెంకటేశ్వరరావు, జిల్లా క్రికెట్ బోర్డు మాజీ అధ్యక్షులు భాస్కరరావు,ఎన్. చిన్నారావు, గిరి తోపాటు పరిసర ప్రాంత వాసులు ప్రసాదం స్వీకరించిన వారిలో ఉన్నారు.

నోటీసు

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, ఆముదాలవలసలో

O.S. 28/2020

Between:

గొండు తవిటినాయుడు.... వాది

And:

1) బడుగు చిన్నారావు...

2) బడుగు పెద్దిరాజు.... ప్రతివాదులు

టు :

D1 బడుగు చిన్నారావు
లేటు తండ్రి సూర్యనారాయణ,
డో.నెం.2-1-48, వెంకటయ్యపేట గ్రామం
ఆమలదాలవలస మున్సిపాలిటీ
శ్రీకాకుళం జిల్లా.

D2 బడుగు పెద్దిరాజు
తండ్రి చిన్నారావు, డో.నెం.2-1-48,
మెయిన్ వీధీ, వెంకయ్యపేట గ్రామం,
ఆమలదాలవలస మున్సిపాలిటీ
శ్రీకాకుళం జిల్లా.

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా పై నెంబరులోగల దావా పైన తెలుపబడిన సొమ్ము రాబట్టు నిమిత్తం వేసియున్నారు. సదరు యొక్క దావా మీ యొక్క హాజరు నిమిత్తం తేది. 17-5-2023 దిన ఉదయం గం. 10.30 ని॥లకు వాయిదా అయివున్నది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట వాయిదా తేదీ నాడు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై, మీకు గల అభ్యంతరములను తెలియజేయవలసినదిగా కోరడమైనది. లేనియెడల మీ పరోక్షమున దావా డిక్రీ చేయబడును.

తమ్మినేని అన్నంనాయుడు
నోటరీ & న్యాయవాది
ఆముదాలవలస.

తేది : 02-05-2023 సెల్ : 9948045727

ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-సివిల్ సప్లై హమాలీలు ఆధ్వర్యంలో...

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్‌లో : ప్రపంచ కార్మిక దినోత్సవం (మేడే) కార్యక్రమం సివిల్ సప్లై హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.సోమవారం శ్రీకాకుళం జిల్లా అరసవెల్లిలో గల సివిల్ సప్లై గోడౌన్ వద్ద 137వ మేడే కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి. రాష్ట్ర కార్యదర్శి కె.శ్రవంతి, జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖ రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తిలు మాట్లాడుతూ కార్మిక వర్గ పోరాటాలకు మేడే దిక్సూచి అని అన్నారు. వెట్టి చాకిరీకి, పని గంటలు తగ్గింపు, కనీస వేతనం అమలు,పని భద్రత వంటి అనేక కార్మిక చట్టాలు మేడే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్నవని వారు వివరించారు. నలభై ఏళ్ళకు పైగా గోడౌన్ ల్లో పని చేస్తున్న సివిల్ సప్లై హమాలీ కార్మికుల పొట్టలు కొట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం పూనుకుంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించి, పని భద్రత కల్పించి కార్మికులను ఆదుకోవాలని కోరారు.అనంతరం ఏ.ఐ.టి.యు.సి. ముఖ్య సలహాదారు చిక్కాల గోవిందరావు మేడే ఆవశ్యకత, కార్మిక వర్గ పోరాటాలు, కార్మిక చట్టాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.టి.యు.సి. జిల్లా అధ్యక్షులు డోల శంకర రావు, పి.అప్పారావు, చింతు ఏర్రయ్య, ఏ.ఐ.వై.ఎఫ్.నాయకులు కె.శ్రీనివాసరావు, సివిల్ సప్లై హమాలీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీమన్నారాయణ, సివిల్ సప్లై హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

మోదీ విధానాలు ప్రతిఘటించాలి
- ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు చాపర వెంకటరమణ

పలాసలో : పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీలో కార్మికుల దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ ఆధ్వర్యం లో రైతు భరోసా కేంద్రం నందు జెండా ఆవిష్కరించారు. ఈ సంద ర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు చాపర వెంకటరమణ మాట్లాడుతూ బీజేపీ ఆర్థిక విధానాలు ప్రతిఘటించడమే శ్రామిక వర్గానికి అసలైన విముక్తి అని అన్నారు.నేడు మేడే, ప్రభుత్వం కార్మిక చట్టాలను 4 కోడ్ల క్రింద విభజన చేసి కార్మిక హక్కులను కాలరాస్తున్నారని, ఆయన దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలు సంస్థలు, బ్యాంకులు,నిర్వీర్యం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు సిహెచ్ రవి భీమారావు, గోపి కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు స్థానిక కార్మిక శాఖ కార్యా లయంలో ఘనంగా నిర్వహించారు. కార్మిక చట్టాల గురించి కార్మికులకు చక్కగా వివరించారు. కార్మిక చట్టాలకు సంబంధించి కార్మికుల విధులు బాధ్యతలపై అవగాహన కల్పించిన అనంతరం కార్మిక చట్టాలకు సంబంధించి వారి సందేహాలను నివృత్తి చేశారు.

వివిధ యాజమాన్య ప్రతినిధులు కార్మికులు, కార్మిక సంఘ నాయకులు హాజరయ్యారు. కార్మికుల సంఘ నాయకులకు ఉత్తమ యాజ మాన్యంలకు ఉత్తమ కార్మికులకు మేడే సందర్భంగా మెమొంటో లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఉప కార్మిక కమిషనర్ ఎస్. డి.వి. ప్రసాద రావు, సహాయ కార్మిక కమిషనర్ అజయ్ కార్తికేయ, సహాయ కార్మిక అధికారులు వై. శైలేష్ కుమార్, ఆర్.వి.వి. శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు.

- 137వ కార్మిక దినోత్సవంగా సందర్భంగా డిప్యూటీ లేబర్ కమిషనర్ ఉత్తమ కార్మిక నాయకుల అవార్డు మెమొంటోను ఏఐటీయూసీ జిల్లా నాయకులు చిక్కాల గోవిందరావుకు ఇచ్చి సత్కరించారు. ఈ సందర్భంగా గోవిందరావు మాట్లాడుతూ డిప్యూటీ లేబర్ కమిషనర్ చేతులమీదుగా అవార్డు తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని, ప్రభుత్వానికి లేబర్ డిపార్ట్‌మెంట్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

సైకిల్ షాప్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో...

శ్రీకాకుళం రూరల్‌లో : జిల్లా కేంద్రమైన శ్రీకాకుళంలో సాయి దుర్గా సైకిల్ షాప్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 137వ మేడే కార్యక్రమం ఘనంగా జరిగింది. సోమవారం మేడే సందర్భంగా ఏ.ఐ.టి.యు.సి. పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రపంచ కార్మిక దినోత్సవం ఆవశ్యకత, కార్మిక వర్గ పోరాటాలు, కార్మికుల హక్కుల సాధన కోసం కార్మిక వర్గం చేసిన సుదీర్ఘ పోరాటాలు గుర్చి యూనియన్ గౌరవ అధ్యక్షులు టేకు గోవింద రావు వివరించారు. ఈ కార్యక్రమంలో జావాపు మురళీ, నారాయణ, పెద్ద రాజు తదితరులు పాల్గొన్నారు. మేడే కార్యక్రమంలో పాల్గొన్న సైకిల్ షాప్ వర్కర్స్ యూనియన్ నాయకులు, సభ్యులకు ఏ.ఐ.టి.యు.సి. నాయకులు డోల శంకర రావు, అనపాన షణ్ముఖరావు, చిక్కాల గోవింద రావు, సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి అభినందనలు తెలిపారు.

కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన రోజు 'మేడే'
- డిప్యూటీ మాజీ సిఎం, ధర్మాన కృష్ణదాస్



నరసన్నపేటలో : ప్రపంచంలోని కార్మికుల జీవితాల్లో వెలుగులు నింపిన రోజు మేడే అని డిప్యూటీ సిఎం, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. సోమవారం మేడే సంధర్భంగా స్థానిక జట్టు కళాసీ యూనియన్ భవనం ఆవరణలో ఆయన జెండాను ఆవిష్కరించారు. అనంతరం కృష్ణదాస్ మాట్లాడుతూ కార్మికులు వెట్టి చాకిరి నుండి విముక్తి పొంది పనిలో స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు పొందిన రోజు మేడేను ఘనంగా నిర్వహించుకోవటం ఆనవాయితీగా వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్, బురల్లి శంకరరావు, వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, డిసిసిబి ఛైర్మన్, కరిమి రాజేశ్వరరావు, వైసిపి ప్రతినిధులు, చింతు రామారావు, సురంగి నర్సింగరావు, పొట్నూరు సాయిప్రసాద్, బుద్దల రాజశేఖర్, పతివాడ గిరీశ్వరరావు, రమణ సాహు, టంకాల రాజ్మి, అవ్వ రవీంద్రరెడ్డి, జట్టు కళాసీ యూనియన్ అధ్యక్షులు, నేతింటి జనార్ధనరావు, యూనియన్ ప్రతినిధులు, పట్ట అప్పన్న, తోట వాసుదేవ్, నేతింటి గోపి, పిరియా లక్ష్మీనారాయణ, తోట రామా రావు, రెయ్యబాబు, మిన్నారావు, సింహాచలం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం రూరల్: సమాజ పురోగతిలో, సంపద సృష్టిలో మహోన్నత పాత్రను పోషిస్తున్ననిరంతర శ్రామికులు కార్మికులని టీడీపీ యువ నాయకులు, సర్పంచ్‌ల సంఘ జిల్లా అధ్యక్షులు గొండు శంకర్ అన్నారు. నగరంలోని పొట్టిశ్రీరాములు మార్కెట్‌లో టీఎన్‌టీయుసి అధ్యక్షులు దొండపాటి నవీన్ ఆధ్వర్యంలో సోమవారం మేడేను పరస్కరించుకొని మేడే వేడుకలను నిర్వహించారు. ముందుగా న్యూకాలనీ నుంచి ర్యాలీని ప్రారంభించి పాతబస్టాండ్ మీదుగా పెద్ద మార్కెట్ వరకు ర్యాలీ కొనసాగించారు. ఈ కార్యక్రమానికి గొండు శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని అసంఖ్యాక, శ్రామిక, కార్మిక జనకోటికి కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సహజమైన జీవించే మానవ హక్కు సాధన కోసం లక్షలాది మంది శ్రమజీవుల రక్తతర్పణం, వేలాది మంది క్షతగాత్రులు, వందల మంది బలిదానాల పునాదిగా మే 1న మేడేగా జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌టీయుసి నియోజకర్గ అధ్యక్షులు దొండపాటి నవీన్, తెలుగుదేశం పార్టీ సినియర్ నాయకులు పి.వి రమణ, మాజీ కౌన్సిలర్లు అంబటి లక్ష్మీరాజ్యం, పొందూరు రమణ, గార మండల టీడీపీ అధ్యక్షులు గొండు వెంకటరమణమూర్తి, టీఎన్ ఎస్ ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి శంకర్, టీడీపీ నాయకులు రఫీ, అంబటి వైకుంఠం, అలికాం ఎంపీటీసీ నాగేశ్వరరావు, కళాసీ సంఘ అధ్యక్షులు వేణు ఇతర జట్టు, హమాలీ కళాసీ అధ్యక్షులు పెద్దసంఖ్యలో వ్యాపారులు, కూలీలు, కార్మికులు పాల్గొన్నారు.

కొత్తూరులో : సోమవారం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే అంతర్జాతీయ కార్మిక దినోత్సవం ఘనంగా జరిగింది. ఉద్యమాలతోనే కార్మికులు తమ సమ స్యలు, పరిష్కరించు కోవా లని అడుకొంటే హక్కులు రావని, ఈ సందర్భంగా మాట్లాడిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సీన్ల ప్రసాద్ అన్నారు. అంతకుముందు కొత్తూరు నాలుగు రోడ్ల కూడలి, పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. మేడే పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పలువురు కార్మికులు పాల్గొన్నారు.

టెక్కలిలో : సోమవారం టెక్కలి మండలం తొలుసూరుపల్లి రోడ్డులోగల ఏ.ఐ.టి.యు.సి. కార్యాలయం వద్ద మేడే సందర్భంగా పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు యడ్ల గోపి మాట్లాడుతూ కట్టు బానిసలుగా ఉన్న కార్మికులు వెట్టి చాకిరీకి వ్యతిరేకంగా, పని గంటలు తగ్గింపు కోసం, వేతనాలు పెంపు కోసం పోరాడుతున్న కార్మికులపై చికాగో నగరంలో 1886లో జరిగిన దమనకాండ ప్రపంచ కార్మిక వర్గ పోరాటాలకు నాంది పలికిందని అన్నారు. కార్మిక వర్గ పోరాటాలు ద్వారా పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టాలను కాపాడుకోవలసిన బాధ్యత కార్మిక వర్గంపై ఉందని అన్నారు. మోదీ ప్రభుత్వంకు రానున్న ఎన్నికల్లో ఘోరీ కట్టాలని పిలుపునిచ్చారు. అంతకుముందు ఏ.ఐ.టి.యు.సి పతాకాన్ని ఆవిష్కరించారు. మేడే వర్ధిల్లాలి, ప్రపంచ కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో చింతలగార భూపోరాట సమితి నాయకులు తిర్లంగి రాజేష్, యువజన సంఘం నాయకులు ప్రభుదేవ్ బెహరా, తరణి బెహరా, పాపారావు, సంతూ, వసంతు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పొందూరులో : సిపిఐ దాని అనుబంధ సంఘాలైన ఏఐటీయూసీ కార్మిక నేత కొల్లి శ్రీరాములు ఆధ్వర్యంలో డీసీఎంఎస్ గోదాం వద్ద అరుణ పతాకం ఆవిష్కరించి కార్మిక నినాదాలు హోరెత్తించారు. జిల్లా మధ్యాహ్న భోజన పథకం అధ్యక్షులు రాంబిల్లి సత్యనారా యణ ఆధ్వర్యంలో గీత సిల్క్ ప్యాలెస్ ప్రాంగణంలో ట్రేడ్ యూనియన్ జండా ఎగురువేసి నినాదాలు చేశారు. టూ వీలర్స్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు కొన్న సత్తిబాబు ఆధ్వర్యంలో మెయిన్ రోడ్‌లో ఉన్న ట్రేడ్ యూనియన్ ప్రాంగణంవద్ద వందలాది కార్మికుల నినాదాలుతో ఆనందోత్సవాలతో ఏఐటియుసి మేడే పతాకాన్ని ఆవిష్కరించగా, వీఆర్ గూడెం సమీపంలో ఉన్న రామలక్ష్మి సిమెంట్ పోల్స్ వర్కర్స్ యూనియన్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించి కార్మిక నినాదాలు హోరెత్తించారు. అనంతరం స్థానిక ప్రజానాట్యమండలి కళాకారులు విప్లవ గీతాలను అర్పించారు. ఆనంద ఉత్సవాలతో మిఠాయి పంపిణీ గావించి ఘనంగా మేడే ఉత్సవాలు జరుపుకున్నారు.

ఎచ్చర్లలో : కార్మిక దినోత్సవ వేడుకలు సోమ వారం ఎచ్చెర్లలో ఘనంగా జరిగాయి. నాగార్జున అగ్రికం అరినం అక్కివలస పరిధిలోని నాగార్జున అగ్రికమ్, శాంక్రగ్ ఫిష్టన్స్, పొన్నాడ లోని స్మార్ట్ కం టెక్నాలజీ తదితర చోట్ల మే డేను నిర్వహించారు. శ్యాం క్రగ్ ఫిష్టన్స్ వద్ద జిల్లా కార్మిక సంఘం వద్ద గౌరవ అధ్యక్షుడు చాపర రమేష్ యూనియన్ జెండాను ఆవిష్కరించారు. కార్మిక ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.

సోంపేటలో : కార్మికశాఖ సహాయాధికారి కార్యాలయంలో సోమవారం మేడే వేడుకలను నిర్వహించారు. సహాయ కార్మికాధికారి పి.సూర్యనారాయణ మాట్లాడుతూ 1886 మే నెలలో చికాగో నగరంలో 8 గంటల పనిదినం కోసం జరిపిన పోరాటమే మేడే అని పేర్కొన్నారు. భవననిర్మాణ కార్మికులు తప్పనిసరిగా గుర్తింపు కార్డు పొందాలని సూచించారు. పూర్తి వివరాలకు సోంపేటలో గల కార్యాలయానికి సంప్రదించాలని అన్నారు. కార్యక్రమంలో పొందర సురేష్,పొందర చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలసలో : కార్మిక సంఘ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మేడే సందర్భంగా పలు కార్మిక సంఘాల నాయకులు ఆధ్వర్యం లో కార్మికులు మేడే జరుపుకున్నారు. సోమవారం మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యం లో మున్సిపల్ శానిటేషన్ అంగన్వాడి సిబ్బంది మేడే ర్యాలీను ఉత్సాహంగా జరుపుకున్నారు. పట్టణంలో ఉన్న మోటింగి వారి వీధిలో ఐసిడిఎస్ భవనం వరకు అంగన్వాడీ కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు అంగన్వాడీ కార్మికులు మున్సిపాలిటీ పారిశుధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనను సాగనంపి తేనే దేశ భవిష్యత్తు : ఎస్.నారాయణస్వామి

కవిటిలో : దేశంలో మోడీ అధికారం చేపట్టాక కార్మిక చట్టాలను సవరణ చేస్తూ కార్మిక హక్కులను కాలరాస్తు శ్రామిక వర్గానికి తీవ్ర అన్యాయం చేస్తుందని, మేడే స్ఫూర్తితో బీజేపీ పాలన సాగనంపే లా పోరాటాలు చేస్తే నే దేశ భవిష్యత్తు అని ఇచ్ఛాపురం నియోజకవర్గ సీపీఐ ఇంచార్జి ఎస్. నారాయణస్వామి అన్నారు. మే డే వేడుకలు కంచిలి బస్ స్టాండ్ ఆవరణ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. అరుణ పతాకాన్ని కంచిలి మండల సీపీఐ కార్యదర్శి జాజి మొగ్గలు తరణి ఆవిష్కరించారు. అనంతరం నారాయణ స్వామి మాట్లాడుతూ మోడీ అధికారం చేపట్టిన తరువాత దేశం లోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసే లా చూస్తూ అన్ని రంగాలు కార్పొరేట్ శక్తులకు కట్ట బెట్టడమే పనిగా పెట్టుకున్న బీజేపీ ప్రభుత్వాన్నీ సాగ నంపకపోతే దేశ భవిష్యత్తు ప్రమాదంలో పడుతుందన్నారు. బీజేపీ పెద్దలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల మీద అలుపెరగని పోరాటాలు చేసి మన హక్కులను కాపాడుకోవటం తో పాటు భావి తరాల భవిష్యత్ ను కాపాడాలని ఆయన పిలుపు నిచ్చారు. మోడీ పాలన పోయే వరకూ సీపీఐ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కొబ్బరి కార్మిక యూనియన్ నాయకులు జీ. దీన బందు, మహిళా సమాఖ్య నాయకురాలు రౌతు పైడి తల్లి తదితరులు పాల్గొన్నారు.

డీజిల్ మెకానిక్స్ సంఘం ఆధ్వర్యంలో...

పాతపట్నంలో : మండల కేంద్రంలో శ్రీ సాయి దుర్గ పెట్రోల్ అండ్ డీజిల్ మెకానిక్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘ సభ్యులు మేడే దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. కార్మిక సంఘం సభ్యులంతా స్వచ్ఛందంగా దుకాణాలను బందు చేసి సమావేశం నిర్వహించారు. ఇందులో కార్మికుల హక్కులు, శ్రేయస్సు కోసం తీసుకోవలసిన చర్యలు గుర్చి చర్చించారు. ఈ కార్యక్రమంలో పెట్రోల్ అండ్ డీజిల్ సంఘ సభ్యులు, మెకానికర్స్ పాల్గొన్నారు.

జనతాదళ్ యునైటెడ్ పార్టీ ఆధ్వర్యంలో...

అరసవల్లిలో : ప్రపంచ శ్రామికవర్గ పోరాట దీక్షాదినం 137వ మేడే సందర్భంగా సోమవారం ఉదయం ఎం.అవలంగి గ్రామంలో జనతాదళ్ యునైటెడ్ పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా జనతాదళ్ యునైటెడ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బూరగాపు రాజేశ్వరరావు మాట్లాడుతూ 12 గంటల పనిదినాన్ని తేవాలని, సమ్మె హక్కును రద్దు చేయాలని తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. కార్మిక హక్కులను రక్షించుకోవడానికి కార్మిక వర్గం సంఘటిత పోరాటాలకు సిద్ధమవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. అమరవీరులకు నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో జె డి యు జిల్లా కార్యదర్శి పడాల కోటేశ్వరరావు, మండల కార్యదర్శి గండివలస శ్రీహరి, బూరగాపు కుమారస్వామి, కరణం రాము తదితరులు పాల్గొన్నారు.

ఏఐసీసీటీయు- ఏఐఏఆర్ఎల్ఏ, ఆధ్వర్యంలో...

పలాసలో : శ్రీకాకుళం జిల్లా పలాస మండలం కాశిబుగ్గ కోసంగి పురం జంక్షన్ హైవే బ్రిడ్జ్ దగ్గర ఏఐసీసీటీయు- ఏఐఏఆర్ఎల్ఏ, అఖిలభారత నిర్మాణ కార్మిక సంఘం (ఏ ఐ సీ డ బ్ల్యు ఎ ఫ్) ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐఎంఎల్ లిబరేషన్ సీనియర్ నాయకులు, ఏఐఏఆర్ఎల్ఏ జాతీయ కార్యవర్గ సభ్యులు

కామ్రేడ్ మద్దిల మల్లేశ్వర రావు చేత కార్మిక పతాకావిష్కరణ చేశారు. హోరెత్తిన నినాదాలుతో మేడే అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ మౌనం పాటించి కార్యక్రమం కామ్రేడ్ పిన్నింటి నాగేశ్వరరావు అధ్యక్షతన నిర్వ హించబడింది. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కామ్రేడ్ మద్దిల మల్లేశ్వరరావు, కుత్తుం దుష్యంత్, తమాడ సన్యాసి రావు, ఏఐసీసీటీయు నాయ కులు దున్న శ్రీనివాస్, పోతనపల్లి కామేశ్వరరావు, బైనపల్లి రామారావు, అఖిలేష్ యాదవ్ ప్రసంగించారు.

శ్రీకాకుళం టౌన్‌లో : అంతర్జాతీయ కార్మికదినోత్సవం సందర్భంగా సి.ఐ.టి.యు, జిల్లా కమిటీ, గరిమెళ్ళ విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యాన బాపూజీ కళా మందిరంలో రెండు రోజుల పాటు జరిగే సాంస్కృతిక ఉత్సవాలు సోమవారం సాయంత్రం ఉత్సాహపూరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి. శ్రామికుల హక్కులకోసం, దేశసమైక్యతా, సమగ్రతల కోసం, ఐక్యంగా పోరాడేందుకు, ప్రతిజ్ఞ తీసుకునే దీక్షా దినం మేడే అని, జిల్లా సి.ఐ.టి.యు. అధ్యక్ష ఉపాధ్యక్షులు, చింతాడ అమ్మన్నాయుడు, నాగమణి, ప్రారంభ సందేశంలో అన్నారు. శ్రమలోంచే కళలు ఉద్భవించాయని, కళ కళ కోసమే కాదని, కళప్రజలకోసమేనని, శ్రామికుల్లోవుండే కళాకారుల నైపుణ్యాలను వెలికిదీసే క్రమంలో గరిమెళ్ళ విజ్ఞాన కేంద్రం కలిసి పనిచేస్తున్నదని, కేంద్రం కార్యదర్శి ఎం.ప్రభాకరరావు తమప్రారంభ సందేశంలో పేర్కొన్నారు. ఆశావర్కర్లు ప్రదర్శించిన కోలాటంతో ప్రారంభమైన కళారూపాలలో, రఘుపాత్రుని శ్రీకాంత్ ఆధ్వర్యంలో నృత్య కళాప్రదర్శన ఆద్యంతం కట్టిపడేశాయి. గాయత్రి స్వరఅంజలి ఆర్కెస్ట్రా వారి భక్తి గీతాలు గురుమూర్తి ప్రదర్శించిన అల్లూరి ఏకపాత్రాభినయం ఎంతో ఆకట్టుకున్నాయి ఇంకా ప్రముఖ రచయిత కంచరాన భుజంగరావు గారి కార్మికసంక్షేమకవిత ఆలోచింపజేసింది. నేటి కార్యక్రమాలు అంబేడ్కర్ ఆడిటోరియంలో జరుగుతాయని నిర్వాహకులు ప్రకటించారు.

క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్

-ప్రారంభించిన సెట్‌శ్రీ సి.ఇ.ఓ బి.వి.ప్రసాదరావు,
- మెప్మా పి.డి కిరణ్, పర్యాటక శాఖ అధికారి నారాయణరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: క్రీడలతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని సెట్‌శ్రీ సి.ఇ.ఓ బి.వి.ప్రసాదరావు అన్నారు. నిరంతరం సాధన చేయడం ద్వారా క్రీడలలో రాణించవచ్చు న్నారు. శ్రీకాకుళం టౌన్ హాల్ వేదికగా శాప్ ఆధ్వర్యంలో నెల రోజుల పాటు నిర్వహిస్తున్న తైక్వాండో, ఫెన్సింగ్ వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను ఆయన మెప్మా పి.డి కిరణ్, పర్యాటక శాఖ అధికారి నారాయణరావు, ఒలింపిక్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మెంటాడ సాంబమూర్తి,తైక్వాండో అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి తైక్వాండో శ్రీను తదితరులతో కలిసి ప్రారంభించారు. జిల్లా తైక్వాండో అసోసియేషన్, జిల్లా ఫెన్సింగ్ అసోసియేషన్ల ఆద్వర్యంలో ఈశిబిరాలను శాప్ సౌజన్యంతో నిర్వహిస్తుండగా వాటిని అధికారులు ప్రారంభించి క్రీడాకారులకి పలు సూచనలు చేసారు. ఈసందర్భంగా సెట్ శ్రీ సి.ఇ.ఓ ప్రసాదరావు మాట్లాడుతూ వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను తైక్వాండో, ఫెన్సింగ్ క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. నిపుణులైన శిక్షకుల వద్ద మెలకువలను నేర్చుకుని రానున్న రోజులలో జరిగే క్రీడా పోటీలలో రాణించాలని ఆకాంక్షించారు. చదువుతోపాటు విద్యార్థులకి క్రీడలు అవసరం అన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో తైక్వాండో శిక్షకులు తైక్వాండో గౌతమ్ ,నవీన్, లక్ష్మణ్, ఫెన్సింగ్ కోచ్ జోగిపాటి వంశీ, జూడో కోచ్ మణి, ఫెన్సింగ్ అసోసియేషన్ ప్రతినిధులు భవానీ, గురుగుబెల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఓంకార నాధంతో మారుమ్రోగుతున్న ఊడికలపాడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: మండలంలోగల చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడు గ్రామ శ్రీరామమందిరంలో ఆలయ ధర్మకర్త సనపల కరుణ్ కుమార్, గ్రామస్థులు ఆద్వర్యంలో జరుగుతున్న ప్రణవనాధ, భాగవత, భగవద్గీత సప్తాహ ప్రవచన కార్యాక్రమంలో భాగంగా సోమవారం ఊడికలపాడు గ్రామం ఓంకార నాధంతో మారుమ్రోగుతుంది. ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు ఓం కారము (ప్రణవనాధము) జపము, 9 గంటల నుంచి 1 గంటవరకు భాగవత, భగవద్గీత సత్సంగ సమావేశం ఘనంగా జరుగుతుంది. అలాగే మధ్యాహ్నం 2 గంటల నుంచి 3.30 వరకు భజన నామ సంకీర్తన కార్యక్రమం, సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటలవరకు ఓం కారము జపమును వందలాది మంది భక్తులతో ఘనంగా నిర్వహించారు. సత్సంగ సమావేశంలో పాల్గొన్న భక్తులకు ఆలయ కమిటి వారు మధ్యాహ్నం 1 గంటకు అన్నప్రసాధము ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు మెండ తిరుపతిరావు, సనపల విష్ణుమూర్తి, నేతింటి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

కాలువ పనులు పరిశీలన

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : రత్తకన్న క్వారీ రోడ్డులో కాలువ చాలా కాలంగా మట్టితో కప్పబడిపోయి నిరుపయోగంగా మారడంతో దాన్ని పునరుద్ధరించే కార్యక్రమాన్ని ఇన్‌ఛార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉపేంద్ర పొరిడా ఆధ్వర్యంలో చేపట్టారు. జె.సి.బితో జరుపుతున్న కాలువ పనులను కమీషనర్ ఎన్.రమేష్ సోమవారం స్వయంగా పరిశీలించి పలు సూచనలు చేసారు. పూర్తి స్థాయిలో కాలువ వినియోగంలోకి తీసుకురావడం ద్వారా రాబోయే వర్షాకాలంలో కొండవాలు నీటి ప్రవాహానికి, పరిసర ప్రజల ఉపయోగినికి ఇబ్బందులు తొలగుతాయని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

ఎస్‌విజె విద్యా సంస్థలలో యూకేజీ స్నాతకోత్సవం

విశాలాంధ్ర-కవిటి : మండల కేంద్రంలోని కవిటి ఎస్‌విజె విద్యా సంస్థలలో యూకేజీ స్నాతకోత్సవం సోమవారం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎస్‌విజె విద్యాసంస్థల కరస్పాండెంట్ బివివి ప్రసాదరావు, ఝాన్సీ రాణి దంపతులు విద్యార్థులకు విద్యా ప్రామాణిక పత్రాలు అందజేశారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శన చేపట్టారు. ఈకార్యక్రమం ఎస్‌విజే మానేజ్మెంట్, చీఫ్ గెస్ట్ కిరణ్‌కుమార్, హెడ్ మాస్టర్ బి. జగ్గారావు సిబ్బంది పాల్గొన్నారు.

11లోగా ఈ-కెవైసి చేయించుకోవాలి

విశాలాంధ్ర-పొందూరు : రాష్ట్ర ఖజానా, లెక్కల శాఖ డైరెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ ఫించను దార్లు,కుటుంబ ఫించనుదార్లు ఈనెల 11సాయంత్రంలోగా ఈ-కెవైసిని చేయించుకోవాలని, ఈ విషయాన్ని సోమవారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్ష,కార్యదర్శులు అంకం ధర్మారావు, పాలిశెట్టి సూర్యప్రకాశరావు ఓ పత్రికా ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా ఆధార్ కార్డును, ఆధార్ నెంబరుతో లింకయిన సెల్‌ఫోన్ ను, పి.పి.వో నెంబర్‌ను ట్రెజరీ కార్యాలయానికి తీసుకుని వెళ్లాలని సూచించారు.ఇక్కడి సబ్ ట్రెజరీ పరిధిలో 912మంది విశ్రాంత ఉద్యోగులు, కుటుంబ ఫించనుదార్లు ఉన్నారు. వీరిలో అత్యధిక శాతం నేటికినీ ఈ-కెవైసి చేయించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.వెంటనే సబ్ ట్రెజరీ సిబ్బందిని సంప్రదించి ఈ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని ధర్మారావు, సూర్యప్రకాశరావు కోరారు.ఇక కొంతమంది విశ్రాంత ఉద్యోగులు ఇప్పటికీ వార్షిక జీవిత ధ్రువపత్రాలను అందజేయలేదని, వారంతా త్వరపడి వీటిని సబ్ ట్రెజరీ కార్యాలయానికి అందజేయాలన్నారు.

కార్మిక చట్టాలకు తూట్లు వేస్తున్న కేంద్ర ప్రభుత్వం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : దశాబ్దాలు కాలంగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలకు కేంద్ర ప్రభుత్వం తూట్లు వేస్తుందని సిఐటియు టెక్కలి డివిజన్ కార్యదర్శి హనుమంతు ఈశ్వరరావు అన్నారు. సోమవారం 137 మేడే సందర్భంగా పెద్ద చెరువు అవరణలో సిఐటియు జెండాని మండల కార్యదర్శి గొండు సీలన్న ఆవిష్కరించి ఎగురవేశారు. అనంతరం మండల కేంద్రంలో ర్యాలీని నిర్వహించి సంత మార్కెట్ లో బహిరంగ సభని ఏర్పాటు చేశారు. ఈ సభలో సిఐటియు జిల్లా నాయకులు హనుమంతు ఈశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల ప్రాణ త్యాగ ఫలమే ఈ మేడే అన్నారు. దేశంలో కేంద్రంలో పరిపాలిస్తున్న మోడీ ప్రభుత్వం ఈ రోజు కార్మిక చట్టాలను లేబర్ కోర్టుగా మార్చి కార్మికులకు అన్యాయం చేసిందని అన్నారు. ఈ విధానాన్ని తప్పుగా కార్మిక వర్గం వ్యతిరేకిస్తున్నా మోడీ ప్రభుత్వానికి వత్తాసు పలుకుతున్న జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వానికి శర్మ గీతం పడతారని హెచ్చరించారు. అలాగే లేబర్ డిపార్ట్మెంట్ రాష్ట్రంలో అసలు ఉందా అనే అనుమానం వ్యక్తం చేశారు. ఎందుకంటే మేడే రోజు కూడా కోటబొమ్మాళిలో రైస్ మిల్స్ పనిచేస్తున్నాయని, కార్మికుల చట్టాన్ని యాజమాన్యాలు ఏమాత్రం లెక్క చేయడం లేదన్నారు. యాజమాన్యాల పై లేబర్ డిపార్ట్మెంట్ చర్యలు తీసుకోకపోవడమే ఇందుకు కారణమని అన్నారు. కార్మికులు మరింత చైతన్యంతో కార్మిక వర్గ పోరాటాలాలో పాల్గోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సిఐటియు నాయకుడు దుంపల సుధ, సనపల అనందరావు, ప్రజా సంఘాల సమన్వయ కమిటి మండల కన్వీనర్ సామ సంజీవరావు, బి. శ్రీను, దుంపల రామారావు, జి. గురువులు, అంగన్వాడీ కార్యకర్తలు, రైస్ మిల్లు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల ప్రతిష్టకు ఆహ్వానాలు

విశాలాంధ్ర-సోంపేట : ఈ మండలం పలాసపురం పంచాయతీ లక్కవరం గ్రామంలో కొలువైన శ్రీగంగాలమ్మ, నింబాషిణి, భూలోక మాత గ్రామ దేవతల ఆలయ విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి గ్రామ ప్రముఖులు సోమవారం పలువురు ప్రముఖులను కలిసి ఆహ్వానాలు అందజేశారు. ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, పిరియా రాజారావు, సీడాప్ ఛైర్మన్ సాడి శ్యాంప్రసాద్‌రెడ్డి, ఇచ్ఛాపురం ఎంపీపీ బోర పుష్ప,జెడ్పీటీసీ ఉప్పాడ నారాయణమ్మ, కవిటి ఎంపీపీ కడియాల పద్మ, కంచిలి ఎంపీపీ పైల దేవదాసురెడ్డి, జెడ్పీటిసి ఇప్పిలి లోలాక్షి తదితరులను కలిసి ఆహ్వాన పత్రికలను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ తడక జోగారావు, ఎంపీటీసీ పోలాకి రమణ మూర్తి, పిరియా కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

జగన్మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు సంతృప్తిగా ఉన్నారు

- గడపగడపకు వెళుతుంటే కృతజ్ఞతగా మాట్లాడుతున్నారు
- ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల పట్ల అన్ని వర్గాల ప్రజలు సంతృప్తిగా ఉన్నారు. గడపగడపకు వెళుతుంటే ప్రజలు నుంచి విశేష స్పందన లభిస్తోందని, జగనన్నకు కృతజ్ఞతలు చెబుతున్నారని ఎమ్మెల్సీ, టెక్కలి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. ఆయన సోమవారం మండలం చీపుర్లపాడు సచివాలయం అవరణలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడేళ్లలో ప్రభుత్వం నుంచి లబ్ధి పొందిన మహిళల నుంచి వేశేష స్పందన లబించిందన్నారు. ముఖ్యమంత్రి కులమత, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేయడమే కాకుండా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుతున్నామన్నారు. అనంతరం సమావేశ ప్రాంగానికి వచ్చిన వృద్ధులు, వికలాంగులతో దువ్వాడ మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అద్యక్షుడు బాదాన మురళి, మండల సచివాలయ కన్వినర్లు ఇన్‌చార్జ్ గద్దవలస నాగభూషణరావు, స్థానిక సర్పంచ్ నేతింటి చిన్నమ్మడు అప్పలస్వామి, ఎంపీటీసీ బొడ్డు అప్పన్న, మండల పార్టీ అద్యక్షుడు నూక సత్యరాజు, బలగ సూర్యారావు, సనపల లక్ష్మణరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారదులు తదితరులు పాల్గొన్నారు.